ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

# రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది:03.06.2020(బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXXI/43/2020 తేది:29.05.2020

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 40-46 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24-33 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో వడగాలులు వీయవచ్చును మరియు రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 35-44 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23-31 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- భారత వాతావరణ శాస్త్ర విభాగం వారి దీర్ఘకాలిక ముందస్తు వాతావరణ సూచనల ప్రకారం ఈ సంవత్సరము జూన్ నుండి సెప్టెంబర్ వరకు సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నది. కావున రైతులు వివిధ పంటలను అదనులో విత్తుకోడానికి అనువైన వంగడాల విత్తనాల సేకరణ గురించి కిసాన్ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నంబరు 18001801551 ద్వారా సంప్రదించగలరు.
- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.
- రాబోవు ఐదు రోజులలో ఉరుములతో కూడిన వర్ష సూచనలు ఉన్నందున, రైతులు కోసిన పంటలను టార్పలిన్ తో కప్పి జాగ్రత్త చేసుకోవాలి.
- గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో అక్కడక్కడ కురుస్తున్న వర్షాలను ఉపయోగించుకొని వేసవి దుక్కులను చేసుకొని ఖరీఫ్ లో ఆశించే కలుపు మరియు చీడపీడలను నివారించుకోవాలి.
- క్రొత్త పండ్ల తోటలు పెట్టడానికి గుంతలు త్రవ్వుకోవాలి.

**కూరగాయలు**

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కోళ్ళయాజమాన్యం**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నట్టలు, కోళ్ళలో కొక్కెర తెగులు మరియు మశూచి వ్యాధి సోకుటకు అనుకూలం. నివారణకు, టీకాలు వేయించాలి.
- కోళ్ళు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగార్స్ ను అమర్చి షెడ్లను వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి. కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటి దానాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 03.06.2020 (Till Wednesday morning)**

**BulletinNo.XXXI/43/2020** **Dt:29.05.2020**

During the last three days light rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 40-46$^{0}$C and 24-33$^{0}$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, heat wave conditions very likely to prevail over the state during the next two days and light to moderate rains may occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 35-44$^{0}$C and 23-31$^{0}$C respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- As per the IMD long range weather forecast the rainfall is likely to be normal during SWM season 2020. To enable timely sowing, farmers are informed to contact Kisan call centre toll free no.18001801551 to obtain seed of different varieties.
- Procure and keep ready the seed, fertilizers and pesticides for timely sowing of rained crops.
- In view of the thunderstorm activity and rainfall forecast during the next five days. Farmers are advised to cover the already harvested crop produce with tarpaulin to avoid post harvest losses.
- By taking the advantage of recent rains farmers are advised to take up summer ploughing to control weeds, hibernating pests and disease spores that may damage kharif crops.
- Dig the pits for planting new orchards.

**Vegetables**

- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
  - Installation of pheromone traps to monitor the fruit and shoot borer
  - Clip the infested shoots and destroy
  - Spray Profenophos @ 2 ml or Emamectin Benzoate @ 0.4g per litre of water
- If the incidence of Spodoptera is noticed in vegetable crops. To control, spray Novaluron @ 1.25 ml per litre of water.
- If the incidence of sucking pests is noticed in vegetables, control it by spraying Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.

**Poultry**

- Prevailing weather conditions are congenial for the occurrence of Worms, Ranikhet disease and Fowl pox in poultry. To prevent the diseases, vaccinate the birds.
- To protect the poultry birds arrange fans and foggers in sheds, cover the sheds with paddy straw and arrange sprinklers. Feed with wet mash to increase the feed intake and provide cool water for drinking.

**Principal Scientist (Agro)& Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**